క్లుప్తంగా

కేసుల రాజీకి కృషి చేయాలి

సాక్షి, భీమవరం: వచ్చేనెల 9న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో భీమవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసును రాజీచేసుకునే విధంగా పోలీసులు కృషిచేయాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.పవన్ కుమార్ అన్నారు. కోర్టు పరిధిలోని పోలీస్ స్టేషన్లకు సంబంధించి రాజీపడదగిన క్రిమినల్, ఎక్సైజ్, చెక్ చౌన్స్ కేసులు రాజీ చేసుకునే విధంగా కక్షదారులకు అవగాహన కల్పించాలని జడ్జీ చాంబర్‌లో గురువారం భీమవరం రూరల్, ఆకివీడు పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమవరం రూరల్ సీఐ సత్యకిషోర్, ఎస్సైలు బి.మోహన్ రావు, బి.నాగబాబు పాల్గొన్నారు.

నితీష్ వ్యాఖ్యలకు నిరసన

సాక్షి, భీమవరం: మహిళలపట్ల అవమానకరంగా మాట్లాడిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మహిళలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ మహిళామోర్చ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి డిమాండ్ చేశారు. బీహార్ అసెంబ్లీలో నితీష్‌కుమార్ మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం భీమవరం కలెక్టరేట్ వద్ద మహిళామోర్చ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, మహిళా మోర్చ ఇన్‌చార్జి సుభాష్, ప్రధానకార్యదర్శి వెంకటరెడ్డి, అల్లూరి సాయిదుర్గరాజు, కోమటి రవికుమార్, లంకా లక్ష్మి, లక్ష్మీపార్వతి, కాయిత సురేంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

వీరవాసరం: చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చక్కటి విద్యాభ్యాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భీమవరం ఇన్‌చార్జి డీఎస్పీ పైడేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. స్థానిక ఎస్ఎంబీటీ ఏవీఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం ఆయన విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో వైట్ కాలర్ నేరాలు, సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వర్ధినీడి సత్యనారాయణమూర్తి, ఎస్సై పి.రమేష్ ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతికత జోడిస్తే మంచి దిగుబడులు

పాలకోడేరు: వ్యవసాయ రంగంలో సాంకేతికతను జోడిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం జగపతి రాజు అన్నారు. మోగల్లు గ్రామంలో తన వ్యవసాయ క్షేత్రంలోని పదెకరాల విస్తీర్ణంలో పూసా బాస్మతి 1692 రకం సాగు చేశారు. ఈ పంటను రైతు కార్యచరణ సమితి నాయకులు, భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు, పాలకోడేరు మండల వ్యవసాయ శాఖ అధికారుల బృందం పరిశీలించారు. తాను తక్కువ ఎరువులు ఉపయోగించి సాగు చేశానని జగపతిరాజు వివరించారు. ఆయన్ని రైతు రైతు కార్యచరణ సమితి నాయకులు పాతపాటి మురళీ రామరాజు, సత్యనారాయణ రాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్ కృష్ణ చైతన్య, పాలకోడేరు మండల వ్యవసాయ శాఖ అధికారి నారాయణరావు జగపతి రాజు అభినందించారు.

డీఎన్నార్ విద్యార్థులకు ఉద్యోగాలు

సాక్షి, భీమవరం: స్థానిక డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాలలో సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల అసిస్టెంట్ సెక్రటరీ కొత్తపల్లి శివరామరాజు తెలిపారు. ఎంపికైన వారికి గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మెరిట్ విద్యార్థులకు అనేక కంపెనీలు ఉద్యోగంతోపాటు ఉన్నత విద్యావకాశాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ప్రిన్సిపాల్ ఎం అంజన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతోపాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, ఆధునిక సాఫ్ట్‌వేర్స్‌పై అవగాహక కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్లేస్‌మెంట్ డైరెక్టర్ సీహెచ్ రాంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం


కొల్లా లక్ష్మణ్ కుమార్

వీరవాసరం: వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై పి.రమేష్ గురువారం తెలిపారు. మెంటేపూడి గ్రామానికి చెందిన కొల్లా లక్ష్మణ్ కుమార్ ఈనెల 3న ఇంటి నుంచి బయటకెళ్లి తిరిగి రాకపోవడంతో ఆయన భార్య లక్ష్మీదుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి బహుమతిపై హర్షం

ఉండి: చెరుకువాడ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, సాహితీవేత్త గాదిరాజు రంగరాజు రచించిన కథకు రాష్ట్ర స్థాయి బహుమతి లభించడం హర్షణీయమని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు అన్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని సుమతి మాసపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ కథల పోటీలకు రంగరాజు రచించిన వ్యామోహం కథకు బహుమతి రావడం మండల ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

జగన్‌తోనే మరింత అభివృద్ధి, సంక్షేమం


ఉండి : పెదపుల్లేరు రోడ్డులో పతాకావిష్కరణ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు


ఆకివీడు : సచివాలయం-1లో పథకాలు అందుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తంచేసిన వృద్ధురాలు


కాళ్ల : మండలంలోని జక్కరంలో డిజిటల్ బోర్డును ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

'వై ఏపీ నీడ్స్ జగన్'ను ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: ప్రజలు సంక్షేమం, అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే రాష్ట్రానికి మళ్లీ జగన్ కావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఉండి సచివాలయం-4లో ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాలుగేళ్లలో సచివాలయ పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పెదపుల్లేరు రోడ్డులో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పీవీఎల్ మాట్లాడుతూ జగన్ హయాంలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించే కార్యక్రమమే వై ఏపీ నీడ్స్ జగన్ అన్నారు. ఉండి సచివాలయం-4లో ప్రజలకు ప్రత్యక్షంగా రూ.12.28 కోట్లు, పరోక్షంగా రూ.6.36 కోట్లు లబ్ధి చేకూరిందని వివరించారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసిందని, జగన్‌మోహన్‌రెడ్డి ఇంత గొప్ప అభివృద్ధి చేస్తుంటే చంద్రబాబు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్థుల కనకదుర్గ, పార్టీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, సర్పంచ్ కమతం సౌజన్య, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్ వర్మ, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, కమతం బెనర్జి, కరిమెరక శివనాగరాజు, గలావిల్లి ధనుంజయ, బడుగు బాలాజీ, బొచ్చా అచ్చారావు, సూరవరపు వెంకటాచార్యులు, అంగర రాంబాబు, రాయి సతీష్, జి.సుందర్ కుమార్, వీరమల్లు మల్లేశ్వరరావు, కన్నా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలనకు జగనే కావాలి

ఆకివీడు: అవినీతి రహిత పాలనకు జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ కావాలని స్థానిక సచివాలయం-1లోని వృద్ధురాలు గూట్ల జానకమ్మ ఆకాంక్షించారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో స్థానిక సచివాలయం-1లో డిజిటల్ బోర్డును ఆవిష్కరించి, పార్టీ పతాకాన్ని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఎగురవేశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును మహిళల్ని అడిగి తెలుసుకున్నారు. ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా పథకాలను ఇంటికి చేరవేస్తోన్న జగన్ మళ్లీ మళ్లీ అధికారంలోకి రావాలని మహిళలు గుమ్ములూరు మాధవి, కుమారి తదితరులు కోరారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ సచివాలయం-1లోనే రూ. 27 కోట్ల మేర సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. పట్టణంలో సుమారు రూ. 200 కోట్లు సంక్షేమ పథకాల సొమ్ము ప్రజలకు అందిందని చెప్పారు. తొలుత అజ్జమూరు గ్రామంలో డిజిటల్ బోర్డును, పార్టీ పతాకాన్ని పీవీఎల్ ఆవిష్కరించారు. అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఆకివీడు కోసూరువారి వీధిలో సీసీ రోడ్డు నిర్మాణం, గంగానమ్మకోడు వీధి ప్రాంతంలో డ్రెయిన్ నిర్మాణానికి పీవీఎల్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు అన్యం కృష్ణ, పట్టణ అధ్యక్షుడు గుండా సుందర రామనాయుడు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్ బీబీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మెప్మా చైర్మన్ మోరా జ్యోతి, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శిరపు శ్రీనివాస్, అంబటి రమేష్, సర్పంచ్ చెలంకూరి చలపతిరావు, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు గాలి సామ్రాజ్యం, తోట సీతయ్య, దుర్గారావు, రాంబాబు, చందన చిన్న, ప్రసంగి, భీమయ్య, ముత్యాల రామ్మూర్తి, జి.ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

మంచి పాలనకు మళ్లీ జగనే కావాలి

కాళ్ల: మంచి పాలన కోసం రాష్ట్రానికి మళ్లీ జగనే కావాలని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు అన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం గురువారం కాళ్ల మండలం జక్కరం గ్రామంలో నిర్వహించారు. అభివద్ధి సంక్షేమాలను తెలిపే డిజిటల్ బోర్డును శ్రీనివాసరాజు ప్రారంభించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు పథకాల ద్వారా ప్రజలకు సుమారు రూ.9.50 కోట్ల లబ్ధి చేకూరిందని చెప్పారు. సచివాలయం, ఆర్బీకేలు వంటి నిర్మాణాలకు సుమారు రూ.40 లక్షలు కేటాయించినట్టు తెలిపారు. సీఎం జగన్ మహిళలకు పెద్దపెట్టవేశారని వివరించారు. పీవీఎల్ నరసింహరాజును ఎమ్మెల్యేగా, జగన్‌ను సీఎంగా గెలిపించుకోవాలని కోరారు. జక్కరం గ్రామంలో రూ.10 కోట్ల పథకాలు అమలు చేసినట్టు చెప్పారు. గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూచింపూడి పద్మావతి లక్ష్మీపతిరాజు, ఎంపీపీ పెనుమత్స శిరీష విశ్వనాథరాజు, జిల్లా సర్పంచుల చాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, మండల కన్వీనర్ గణేష్న రాంబాబు, జిల్లా ఆక్వా సలహా మండలి సభ్యులు పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామ కృష్ణంరాజు, వీరమల్లు బోసు, ఎంపీటీసీ వేగేశ్న సూర్యనారాయణ రాజు, కన్వీనర్ వీరమల్లు గంగయ్య, పెనుమత్స రంగరాజు, మోసాల అశోక్, సుందర్రావు, రామారావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పాలకోడేరులో ఏపీకి జగనే ఎందుకు కావాలి ప్రారంభం

పాలకోడేరు: ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం స్థానిక సచివాలయం-1లో గురువారం ప్రారంభమైంది. సచివాలయంలో సంక్షేమ పథకాలను వివరించే బోర్డును ప్రదర్శించారు. ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు (చంటిరాజు) పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎంపీపీ మాట్లాడుతూ నవరత్నాలు పథకాలు అమలు కావాలంటే జగనన్న మళ్లీ కావాలన్నారు. అన్ని పథకాల్లోనూ సీఎం జగన్ మహిళలను భాగస్వాములు చేశారని వివరించారు. వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ భవాని మాట్లాడుతూ గణేష్ ఇంట్లో ఏడు పథకాలు అమలయ్యాయని ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షురాలు కటిక శ్రీదేవి, సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, ఉప సర్పంచ్ దెందుకూరి వెంకటరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, ఉండి ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, పాలా రాధాకృష్ణ, బొక్క రాంబాబు, ఎంపీటీసీలు కొత్తపల్లి స్వాతి, కాటూరి శాంత కుమారి, కునాదిరా సత్యనారాయణ రాజు, రామచంద్ర రాజు, దొడ్డి యోహాను, గరగపర్రు అబ్బులు, సాల్మన్ రాజు, వేగి రమణ, బుడితి నాగరాజు, బండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగేందుకు జగనే రావాలి

భీమవరం ప్రకాశంచౌక్: సంక్షేమ పాలన కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఉండాలని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్ అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం భీమవరం 6వ వార్డులో ప్రారంభించారు. ర్యాలీ నిర్వహించి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హామీలను 99 శాతం అమలు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 2024లో కూడా సీఎంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు. గతంలో 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్క హామిని అమలు చేయలేదని గుర్తుచేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, బీసీ జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోడే యుగంధర్ మాట్లాడుతూ జగన్ సంక్షేమ పాలనలో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని చెప్పారు. కార్యక్రమంలో 6వ వార్డు ఇన్‌చార్జి గాదిరాజు రామరాజు, రేవూరి గోగురాజు, కట్టా రవి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, నాయకులు చింతలపాటి లక్ష్మీ నర్సింహరాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, పాలవెల్లి మంగ, కానుబోయిన వెంకటరమణ, నల్లం రాంబాబు, కందికట్ల ఎడ్వర్డ్, అల్లూరి నాగవల్లి, కరీముల్లా బాష, గంటా సుందర్‌కుమార్, పాలపర్తి జోనా, ములపర్తి స్వామి, మానేపల్లి నాగన్న, ఇంటి సత్యనారాయణ, మద్దుల కరుణకుమార్, పెన్మాడ శ్రీను, పెచ్చెట్టి ప్రసాద్, బొత్స ధర్మ తదితరులు పాల్గొన్నారు.

హామీలు 99 శాతం నెరవేర్చిన సీఎం జగన్

వీరవాసరం: ఎన్నికల హామీలు 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గా నాగమల్లేశ్వరరావు అన్నారు. గురువారం నందమూరుగరువు సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సచివాలయం పరిధిలో సుమారు 50 కోట్ల రూపాయల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్టు బాలదార్గ నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం పెద్దెత్తున నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కడలి ధర్మారావు, మానుకొండ ప్రదీప్‌కుమార్, సర్పంచ్ మేకల వెంకట చలపతి, గొలగాని సత్యనారాయణ, గూడూరి ఓంకార్, నక్కెళ్ల అప్పారావు, ముద్రగళ్ల ఏసురాజు, కె.జ్యోతి, చికిలే మంగతాయారు, గెద్దం భాస్కరరావు, వీరవల్లి శ్రీనివాస్, మతల కాశి, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న అంటే భరోసా

భీమవరం అర్బన్: ప్రతి కుటుంబానికీ రూ.50 వేలు నుంచి రూ.10 లక్షలు వరకు సంక్షేమ లబ్ధి చేకూర్చి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తానున్నానంటూ భరోసా కల్పిస్తున్నారని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం చిన అమిరం గ్రామంలో గురువారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. నాలుగున్నరేళ్లలో గ్రామానికి వివిధ పథకాల రూపంలో చేకూరిన రూ. 37 కోట్ల లబ్ధిని గురించి వివరించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. జగన్‌మోహన్‌రెడ్డి


భీమవరం అర్బన్ : చినఅమిరం సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరించిన నాయకులు

ప్రజా సంకల్పయాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకున్నారని, ఎన్నికల హామీలు 99 శాతం అమలు చేశారని ఎంపీపీ వివరించారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా అర్హులకే నేరుగా లబ్ధి చేకూర్చారని చెప్పారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నియోజకవర్గంలో సుమారు 15 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. 100 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం నాలుగెకరాల భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారని చెప్పారు. యనమదుర్రు డ్రెయిన్‌పై అసంపూర్తిగా ఉన్న మూడు బ్రిడ్జీలకు అప్రోచ్‌ల నిర్మాణానికి రూ.36 కోట్లు మంజూరు చేయించారన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ గొట్టుముక్కలు సత్యనారాయణ రాజు (ధర్మరాజు) నివాసం వద్ద అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, ఉభయగోదావరి జిల్లా సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, ఎంపీడీఓ కె.వెంకటలక్ష్మి, గొట్టుముక్కల పద్మరాజు, చిల్లిముంతల శ్రీనివాస్, బుంగా నాగేశ్వరరావు, బొడ్డుపల్లి రాజు, గుడిమెట్ల నాగయ్య, సేనాపతి శ్రీనివాస్, చాపాని శివగణేష్, కొట్టి కుటుంబరావు, సర్పంచ్‌లు కేతా నాగబాబు, చిల్లే వెంకటేష్, నాగిడి నారాయణస్వామి, రామాని శివాజీ వర్మ, ఎంపీటీసీ తిరుమాని తులసీరావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


పాలకోడేరు : సచివాలయం-1లో పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎంపీపీ చంటిరాజు తదితరులు


భీమవరం ప్రకాశంచౌక్: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


వీరవాసరం: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ బాలదుర్గా నాగమల్లేశ్వరరావు


ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు


హెడ్ వాటర్ వర్క్స్‌ను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్

భీమవరం ప్రకాశంచౌక్: భీమవరం పట్టణంలో పెరుగుతోన్న జనాభాను దృష్టిలో పెట్టుకుని తాగునీటి కెపాసిటీని మరింతగా పెంచే ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వేంద్ర కాలువ గట్టు రోడ్డులోని హెడ్ వాటర్ వర్క్స్ వద్ద చేపట్టిన 1.70 కోట్ల లీటర్ల మంచినీటిని ఉత్పత్తి చేయగల వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ పనులను ఆయన గురువారం పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం పట్టణానికి రోజుకు కోటి లీటర్ల నీటిని అందిస్తున్నట్టు చెప్పారు. ఈ నెలాఖరు నుంచి అదనంగా మరో 1.70 కోట్ల లీటర్ల నీరు పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. అమృత పథకంలో పట్టణంలో 39వ వార్డు, 6వ వార్డు, బీసీ కాలనీలో రిజర్వాయర్లు నిర్మించామన్నారు. శివారు ప్రాంతాలకూ పైపులైన్లు వేశామని చెప్పారు. అమృత పథకంలో రెండో విడత రూ.48 కోట్లు మంజూరయ్యాయని, 2052 నాటికి జనాభా ప్రాతిపదికన తాగునీరు అందించేందుకు వీలుగా ఓహెచ్ఆర్‌ల నిర్మాణం, పైపులైను ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. భీమవరం, వీరవాసరం మండలాల్లో రూ.80 కోట్లతో తాగునీరు అందించే పనులు ప్రారంభించామన్నారు. గతంలో భీమవరం మండలానికి తాగునీటి ప్రాజెక్టు మంజూరైతే కొందరు స్వార్థపరులు ఆ ప్రాజెక్టును అటకెక్కించారని గుర్తు చేశారు. 2004కు ముందు పట్టణంలో 40 ఎకరాల్లో మాత్రమే మంచినీటి చెరువు ఉందన్నారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో 126 ఎకరాల భూమి సేకరించి 62 ఎకరాల్లో అదనపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించామని వివరించారు. పట్టణంలో ప్రస్తుతం 100 ఎకరాల మంచినీటి చెరువు ద్వారా ప్రజలకు తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎంఈ త్రినాథరావు, డీఈ విజయ్, నాయకులు కామన నాగేశ్వరరావు, అల్లూరి రాజేష్, గాదిరాజు రామరాజు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, కోడే యుగంధర్, కట్టా రవి, మానేపల్లి నాగన్న బాబు, కందికట్ల ఎడ్వర్డ్, బుద్ధరాజు వెంకట రామకృష్ణ వర్మ, బొత్స ధర్మా తదితరులు పాల్గొన్నారు.

బీసీలంతా ఐక్యతతో ఉండాలి


కమిటీ సభ్యులకు నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

పాలకోడేరు: బీసీలంతా ఐక్యతతో ఉండాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సూరవరపు వెంకటాచార్యులు అన్నారు. వేంద్ర గ్రామంలో బీసీ సంఘం ఆత్మీయ సమావేశం మండల అధ్యక్షులు బొక్కా రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. మండల నూతన కమిటీకి ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు వెంకటాచార్యులు, నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు మన్నే నాగరాజు మండల బీసీ సంఘం అధ్యక్షులు బొక్కా రాంబాబు అందజేశారు. వైఎస్సార్ సీపీ పాలకోడేరు మండలం అధ్యక్షురాలు కటిక శ్రీదేవి నాయకులు గలవిల్లి ధనుంజయ, పార్టీ ఉండి నియోజక వర్గ బీసీ సంఘం సోషల్ మీడియా కన్వీనర్ అరివెల్లి బలరాముడు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలు అవసరం


ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

సాక్షి, భీమవరం: సాంకేతిక విద్యా కళాశాలలతోపాటు అధ్యాపకులు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ కె.రామ్మోహన్‌రావు అన్నారు. స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఉన్నత విద్యాసంస్థల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంక్స్ అనే అంశంపై అధ్యాపకులకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. సాంకేతిక ప్రగతిని దృష్టిలో పెట్టుకుని విద్యా బోధన ఉండాలన్నారు. విద్యార్థికి పాఠ్యాంశంతోపాటు ఇన్నోవేటివ్ ఆలోచనలు కలిగించాలని, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని, విద్యార్థి ఆలోచనలు పరిశోధనాత్మకంగా ఉండేలా తయారుచేయాలని సూచించారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ సాధించటంలో తమిళనాడు విద్యాసంస్థలు ఎక్కువ స్థానాల్లో ఉన్నాయని, ఆ స్థాయిని మన రాష్ట్రంల్లో కూడా అందుకోవాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ ఎం జగపతిరాజు మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులంతా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు, ఉపాధ్యక్షుడు సాగి విఠల్ రంగరాజు, మంతెన పృధ్విరాజు తదితరులు పాల్గొన్నారు.

సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

ఉండి: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గురువారం ఉండి మండలం ఉణుదుర్రులో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.85 లక్షలతో చేపట్టే పైపులైన్ విస్తరణ, మైక్రోఫిల్టర్ నిర్మాణానికి పీవీఎల్ శంకుస్థాపన చేశారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే 99 శాతం వాగ్దానాలు నెరవేర్చిన ఒకే ఒక్కడు సీఎం జగన్ అని పీవీఎల్ అన్నారు. ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, పార్టీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, గ్రామ సర్పంచ్ పిన్నింటిరాజు నాగలక్ష్మి, ఎంపీటీసీ అల్లూరి మాధవి, గ్రామ అధ్యక్షుడు కూనపరాజు వర్మ, జి.సుందర్ కుమార్, అల్లూరి అంజిరాజు, మాజీ సర్పంచ్‌లు దాట్ల కామరాజు, పైలా సత్యనారాయణ, బండి మధు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ రంగానికి ప్రాధాన్యత

సాక్షి, భీమవరం: ఫార్మసీ రంగానికి భవిష్యత్తులో మరింత ప్రాధాన్యత పెరిగే అవకాశముందని ఆంధ్రయూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ పి.శైలజ అన్నారు. స్థానిక కేజీఆర్ఎల్ ఫార్మసీ కళాశాలలో బుధవారం ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కరెంట్ అండ్ ఫ్యూచర్ ప్రాస్పెక్ట్స్ ఆఫ్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెలివరీ అప్రోచ్స్ అనే అంశంపై ఏర్పాటుచేసిన సెమినార్‌లో ఆమె మాట్లాడారు. ఫార్మసీ రంగంలో తీసుకోవాల్సిన మెలకువలను వివరించారు. వరంగల్‌కు చెందిన శివాని కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ జి.శ్రీధర్‌బాబు, సైంటిస్ట్ ఆఫ్ గ్లాకోస్ కార్పొరేషన్ ప్రిన్సిపాల్ డి.నరేంద్రరెడ్డి, కేజీఆర్ఎల్ ఫార్మసీ డైరెక్టర్ కవల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డి.రాఘవ, బీహెచ్ శ్రీశ్వేత, కె.నిర్మల పాల్గొన్నారు.

ప్రింటర్ బహూకరణ

ఆకివీడు : విద్యార్థులకు ఉపయోగపడే ప్రింటర్‌ను బహూకరించడం అభినందనీయమని స్థానిక సరోజినీనాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం ఇందిర అన్నారు. పాఠశాల ఆవరణలో తూర్పుకాపు విద్య వైజ్ఞానిక సేవా సంఘం గౌరవధ్యక్షుడు లంక సూర్యారావు, ఆయన కుమారుడు లంక శ్రీకాంత్ గురువారం హెచ్ఎంకు అందజేశారు.